

# 'నిజం గెలవాలి' యాత్రకు వెంకన్న ఆశీస్సులు

## స్వామి సేవలో నారా భువనేశ్వరి

**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, అధికార వైపిసి పార్టీ కక్ష,కుట్రలతో తెలుగుదేశం అధినేత ,మాజీ సిఎం చంద్రబాబునాయుడ్ని అరెస్టు చేసి, జైల్లో పెట్టడంతో వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికి "నిజం గెలవాలి"యాత్ర చేపడుతున్నట్లు నారాభువనేశ్వరి తెలిపారు. ఈ యాత్ర విజయవంతం కావాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు చెప్పారు. అక్రమ కేసులో చంద్రబాబును ఇరికించారనే ఆవేదనతో పలువురు కార్యకర్తలు, అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్పు కలిగించడానికి, ప్రజల్లో భరోసా నివ్వడానికి "నిజం గెలవాలి"పేరుతో యాత్ర చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని వేడుకుంటూ మంగళవారం ఉదయం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఎంఎల్సిలు అనురాధ, శ్రీకాంత్, రాంగోపాల్‌రెడ్డి, తిరుపతి ఇన్‌ఛార్జిలు సుగు ణమ్మ, నరసింహాయాదవ్, రవినాయుడుతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం ఆమె విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు.

అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన ఆమె నేరుగా నారావారిపల్లికి వెళ్ళారు. కాగా రెండురోజులు తిరుపతి జిల్లాలో చంద్రగిరి, తిరుపతిలో నారా భువనేశ్వరి యాత్ర సాగి, పలువురు అభిమానుల కుటుంబాలను పరామర్శించనున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు టిడిపి నాయకులు సిద్ధం చేశారు.



# 'నిజం గెలవాలని' మేమూ కోరుకొంటున్నాం

## చంద్రబాబు జీవితాంతం జైల్లోనే

## భువనేశ్వరి సిబిఐ విచారణ కోరాలి

## రాష్ట్రమంత్రి రోజా ఘాటు వ్యాఖ్యలు

**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు అనేక స్కామ్‌ల్లో ఉన్నాడని, జైల్లో ఉంటే "నిజం గెలవాలంటూ"నారా భువనేశ్వరి దేవుడికి గట్టిగా పూజలు చేశారని, మేమూ అదే కోరుకొంటున్నామని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. నిజమే గెలిస్తే చంద్రబాబు జీవితాంతం జైల్లోనే ఉంటారని ఘాటుగా విమర్శించారు. చంద్రబాబు శాశ్వతంగా జైల్లోనే ఉండాలని భువనేశ్వరి వేంకటేశ్వరస్వామికి పూజలు చేసినట్లు ఉన్నారన్నారు. చంద్రబాబుతోబాటు లోకేశ్, భువనేశ్వరి జైల్లోనే ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజం గెలవాలని మనస్ఫూర్తిగా ఆమె కోరుకుంటే సిబిఐ విచారణ కోరితే నిజం ఖచ్చితంగా గెలుస్తుందని రోజా ఎద్దేవా చేశారు. స్కిల్, ఐఆర్‌ఆర్ కేసులో సిబిఐ విచారణను కోరాలని మంత్రి రోజా వ్యాఖ్యానించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో రోజా అనుచరులతో కలసి తిరుమలకు వచ్చారు. విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకుని ఆలయం వెలుపల భువనేశ్వరిపై ఘాటు విమర్శలు చేయడం సంచలనంగా మారింది.



# నవరాత్రి బ్రహ్మోత్సవాలు

# పరమపవిత్రం..చక్రధారుడి చక్రస్నానం

## పుణ్యస్నానాలాచరించిన భక్తులు

**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరుడికి తిరుమలలో తొమ్మిది రోజులపాటు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు చివరగా చక్రధారుడి చక్రస్నాన మహోత్సవంతో ముగిశాయి. పరమపవిత్రంగా పుణ్యతీర్థాల కలయికతో కూడిన స్వామివారి పుష్కరిణిలో విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలాచరించారు. సోమవారం ఉదయం 6గంటలనుండి 9గంటలవరకు శ్రీభూవరాహస్వామి ఆలయం ముఖమండపంలో శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ముందుగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖప్రక్షాళన, దూపదీపనైవేద్యం,రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాదనివేదనలో భాగంగా పాలు,తేనె, కొబ్బరినీళ్ళు ,పసుపు,గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుషసూక్తం, శ్రీసూక్తం,భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్తమంత్రములు,దివ్యప్రబంధంలోని అభిషేకసమయంలో టిటిడి వేదపారాయణదారులు పారాయణంచేశారు. చక్రస్నానసమయంలో అర్చకులు కర్పూరహారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, సివిఎస్ఒ నరసింహాకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

# భర్త చంద్రబాబు అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని భువనేశ్వరి ప్రమాణం చేస్తారా!?

## సిఎం జగన్ వ్యక్తిగత కార్యక్రమాల ఇన్‌చార్జి తలశిల రఘురామ్



**విజయవాడ,అక్టోబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు ఎన్నడు కుడా అవినీతి అక్రమాలకు పాల్పడాలేదని నారా భువనేశ్వరి ప్రమాణం చేస్తారా అని సీఎం జగన్ వ్యక్తిగత కార్యక్రమాల ఇన్‌చార్జ్, ఎమ్ఎల్‌సీ తలశిల రఘురామ్ ప్రశ్నించారు.నారా భువనేశ్వరి కాణిపాకంలో ప్రమాణం చేసి ప్రజల మధ్యకు ఎటువంటి యాత్రగా వచ్చినా అభ్యంతరం లేన్నారు.తలశిల మీడియాతో మాట్లాడుతూ నిజం గెలవాలంటే భువనేశ్వరి సిద్ధమా? అని సవాల్ విసిరారు.లోకేష్ ఏ యాత్రం చేసినా అది అర్థాంతరంగా ఆగుతుందన్నారు.భవిష్యత్తుకు గ్యారెంటీ లని నారా లోకేష్,రెండు చోట్ల ఒడిన పవన్ కలిసి జట్టు కడితే జనం నవ్వుకుంటున్నారన్నారు. చంద్రబాబు జైలు లేఖపై సమగ్రవిచారణపై సమగ్ర విచారణ జరగాలన్నారు. వ్యవస్థలను చంద్రబాబు మేనేజ్ చేస్తాడు.ఈ విషయం రిటైర్డ్ జడ్జిలే చెప్పారన్నారు.సీఎం జగన్ జనంని,దేవుడిని నమ్ముతారు. చంద్రబాబు తరహాలో లా వ్యవస్థలను మేనేజ్ చేసే నైజం సీఎం జగన్‌ది కాదు. లోకేష్ ఢిల్లీకి వెళ్లి అమిత్‌షాను ఎందుకు కలిసి అని ప్రశ్నించారు.చంద్రబాబు ఆస్తులపైన, కేసులపైన సీబీఐ విచారణకు సిద్ధమా? అని నిలదీసారు.ఆమె యాత్ర మాత్రం దేవుడిపై ప్రమాణం చేసి ముందుకు అడుగులు వేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విజయాలను వివరించడానికి.బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సాధికారత చాటి చెప్పేలా బస్సు యాత్ర ఉంటుందని స్పష్టం చేసారు. ఇదినిర్భయంగా చేసిన పనులను నిజాయితీగా ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగు తుందన్నారు.మేముప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తున్నామన్నారు.అమలు కానీ వారి గుర్తించి మరి వారికి పథకాలు వర్తింప చేస్తున్నామన్నారు.

# పవన్‌పై కోర్టు ధిక్కరణ కేసు పెట్టాలి: మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ,అక్టోబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయం, చట్టం పట్ల గౌరవం లేని అజ్ఞాని పవన్ కల్యాన్ అని ఏపీ జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్యాకేజీ పిచ్చిలో శోయలో లేకుండా ఆయన మాట్లాడుతున్నారు.పవన్ కల్యాణ్,నారా లోకేష్‌ల సమావేశంపై మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేసారు.అవినీతిపరులతో నిరంతరం అంటగాగుతూ నిజాయితీ గురించే మాట్లాడే దమ్ము పవన్‌కు ఎక్కడదన్నారు.సినిమాల్లో విల్లన్‌పై డైలాగులు వాగినట్లు వాగితే ఏలా అన్నారు. నిజానికి పవన్‌తో విలన్ నటించిన వారంతా సహృదయంతో సామాజానికి ఉపయోగపడినవారన్నారు.దేశ చరిత్రలో ప్యాకేజీలకు అమ్ముడుపోతూ నాలుకను ఎటుపడితే అటు తిప్పే పచ్చి అవకాశవాది పవన్ మాత్రమే అన్నారు. తన రాజకీయ జీవితమంతా ఎప్పుడు చంద్రబాబు కోసంమే పనిచేసాడన్నారు.గత ఎన్నికల్లో జనసేన పలుపార్టీలతో కలసి పోటీ చేసినా,అదంతా డ్రామా అని ఇప్పుడు అర్దమవుతుందన్నారు. ఎన్నికలో అధికార పక్షాన్ని విమర్శిం చడంతోపోయి జగన్‌పై ఆరోపణలు చేసాడన్నారు. ఓట్లు చీలకుండా ఈ మైండ్ గేమ్ అప్పుడే భంగపడ్డారన్నారు.పైగా గత ఎన్నికల్లో జగన్ చంద్రబాబు డ్రామా అని తన అనుచరులుకు తెలియకూడదని,ముందు బాబు ఆరోపణలు చేసి,మొత్తం జాతిని అనకూడని రీతిలో దిగజార్చి మాట్లాడించాడన్నారు.ఇప్పుడు బహారింగంగానే ఊడిగం చేయమంటున్నాడన్నారు.నిన్న పవన్,నారాలోకేష్‌ల సమావేశం అనైతికమనా న్నరు,లోకేష్ పల్లికిఇ మోయండ కోసం పవన్ కల్యాణ్ పనిచేస్తున్నాడన్నారు.చంద్రబాబుకు బెయిల్ ఎవ్వరిస్తారో తెలియని అత్యంత అజ్ఞాని పవన్ అన్నారు. ప్రభుత్వం ఆయనకు బెయిల్ రానివ్వడం లేదని వాగుతున్నాడంటే కోర్టును అవమాన పరుస్తున్నాడనే అర్దమన్నారు.పవన్‌పై కోర్టు దిక్కారణపరిధిలో కేసు నమోదు చేయాల్సి ఉందన్నారు.



# మధురానుభూతితో భక్తుల వాహనసేవల వీక్షణం

## 5.54లక్షలమంది భక్తులు మూలవిరాట్టు దర్శనం

## రూ.23.33కోట్లు హుండీ ఆదాయం

**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** అధికమాసం కావడంతో ఈ ఏడాది ఆపదమొక్కులవాడు శ్రీవేంకటేశ్వరస్వామికి సాలకట్లవార్షిక, నవరాత్రి రెండు బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాలకమండలి, అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు గొప్ప సమన్వయంతో,స్నేహపూర్వక వాతావరణంలో భక్తులు వాహనసేవలను ప్రశాంతంగా వీక్షించారన్నారు.నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో 9రోజులు 6,34,281మందిభక్తులు మూలవిరాట్టును దర్శించుకున్నారని,కానుకల రూపంలో హుండీకి 26,61,62,300 రూపాయలు ఆదాయం లభించింది. గతనెలలో జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో 5.47లక్షలమందికిపైగా భక్తులు మూలవిరాట్టును దర్శించుకోగలిగారు. హుండీ కానుకల ద్వారా 25కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. అక్టోబర్ 15నుండి 23వరకు తొమ్మిదిరోజులు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడంతో అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు వెంకటసుబ్బరాజు, యానాదయ్య, దేశ్‌పాండే, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, తిప్పేస్వామి, సిద్దావెంకటసతీష్‌కుమార్, నాగసత్యం, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహాకిశోర్‌తో కలసి మీడియాప్రతినిధులతో మాట్లాడారు. పెరుగుతున్నసాంకేతికతను వినియోగించుకుని ఈ బ్రహ్మోత్సవాల్లో ఏర్పాటుచేసిన పుష్పాలంకరణలు,విద్యుద్దీపాలంకరణలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల అనుభూతితో వాహనసేవల దర్శనం చేసుకున్నారని, తద్వారా భక్తుల కళ్లలో వెలుగులు,మనసు నిండా ఆనందంతో నిండిపోయిందని అన్నారు. వాహనసేవల ముందు మునుపెన్నడూ లేనివిధంగా కళాప్రదర్శనలు గొప్పగా, ఆకర్షణగా నిలిచాయన్నారు. దేశవ్యాప్తంగా 15రాష్ట్రాల నుండి అత్యంత ప్రజాదరణ పొందిన కళారూపాయలు, జానపదనృత్యాలను ప్రదర్శించిన కళాకారులు భక్తుల అభినందనలు అందుకున్నారు. ఎక్కువమంది భక్తులకు దర్శనం కల్పించేందుకు వీలుగా ఆగమ పండితులఅనుమతితో తొలిసారిగా గరుడసేవను సాయంత్రం 6.30గంటలకు ప్రారంభించి, భక్తులందరికీ విశిష్టత ఉన్న గరుడవాహన సేవ వీక్షించేలా చూడగలిగామని ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

# బొబ్బిలి కోటలో వైభవంగా ఆయుధపూజ

## బొబ్బిలి యుద్ధం నాటి ఆయుధాలకు శాస్త్రోక్తంగాపూజలు

## విశేషంగా తరలివచ్చిన ప్రజలు

## బంగారు, వెండి సింహాసనానికి పూజలు

## వజ్రాభరణం అలంకరణతో పూజలు



పూజలు నిర్వహిస్తున్న రాజవంశీయులు

**ప్రభాతవార్త - బొబ్బిలి:** విజయనగరం జిల్లా బొబ్బిలి కోటలో రాజవంశీయులైన స్థానిక మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణరంగారావు, ఆయన సోదరుడు తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబీనాయన) ప్రతీ ఏటా విజయదశమి రోజున ప్రజల సమక్షంలో ఆయుధ పూజను నిర్వహిస్తుంటారు. రాచరికపు దుస్తులతో మేళతాళాలతో వారు నివాసముంటున్న రాజమ హాల్ నుంచి దర్బారుహాలు వరకు ప్రత్యేక దుస్తులు ధరించిన తమ వందిమాగధులతో ఊరేగింపుగా వచ్చి అక్కడ ప్రత్యేక ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాటి బంగారు సింహాసనానికి, తుపాకులు, డాళ్లు, కత్తులు వంటి ఆయుధాలకు. అంబారీపై ఊరేగించిన వెండి సింహాసనానికి ప్రత్యేక పూజలు గావిసు_ంటారు. ఈఘట్టం చూపరులకు చాలా కనువిందు చేస్తుంది. అలాగే తమ తాతగారైన చివరి బొబ్బిలి రాజు ఆర్‌ఎస్‌ఆర్‌కె రంగారావు (మద్రాసు ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రి)కి,తమ పూజ్యగురువైన చినజీయర్ స్వామి, తమ తండ్రి, మాజీ ఎంపీ దివంగత ఆర్‌వి జీకే రంగారావు తదితర చిత్రపటాలకు పూజలు చేస్తారు.అప్పట్లో రాజులు వినియోగించిన సామగ్రి,ఆయుధాలను ప్రజల సందర్శనార్థం ఉంచుతారు.అనంతరం సుజయ్‌నాయన, బేబీ నాయనలు మాట్లాడుతూ ఆరువందలసంవత్సరాల నాటి బొబ్బిలి సంస్థానంలో ప్రతిఏటా దసరా ఉత్సవాల్లో భాగంగా ఆయుధ పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందని రాజవంశీయులలో ప్రథముడైన పెదరాయుడుకి షేర్‌ఖాన్ బహూకరించిన విలువైన కత్తులతో రాజవంశీయులు వినియోగించిన బంగారపు సింహాసనం, కత్తులు, తుపాకులకు పూజలుచేయడం వంశాచారంగా వస్తుందన్నారు. అలాగే తమకు ఆయురారోగ్యఐశ్వర్యాలను ప్రసాదిస్తున్న శ్రీమహాలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు జరుపుకుంటామని వినమ్రంగాచెబుతారు.ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు బొబ్బిలినియోజకవర్గం నుంచే కాకుండా జిల్లా నలుమూలలనుంచి అభిమానులు రావడం విశేషం.

# ట్విట్టర్‌లో ఇండియా వైడ్‌గా ప్రథమ స్థానంలో ట్రెండ్

**అమరావతి, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ట్విట్టర్ వేదికగా ఇండియా వైడ్‌గా టిడిపి అభిమానులు, శ్రేణులు చేపట్టిన 'జగనాసుర దహనం ఇన్ ఎపి' అనే హ్యాష్‌ట్యాగ్ ప్రథమ స్థానంలో ట్రెండ్ అయ్యింది. టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ సిఎం చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ 'మనం చేద్దాం జగనాసుర దహనం' పిలుపునకు అనూహ్య స్పందన లభించింది.పార్టీ అభిమానులు, తెలుగు ప్రజలు వినూత్నంగా చేసిన కార్యక్ర మానికి మద్దతుగా ట్విట్టర్ వేదికగా ఈ హ్యాష్ ట్యాగ్‌తో వేల సంఖ్యల్లో నెటిజన్లు ట్వీట్లు పెట్టారు.

# ఇంతకు అప్పులెంత?

## కేంద్రం లోతుగా అధ్యయనం చేయాలి: పురందేశ్వరి

**విజయవాడ,అక్టోబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అప్పుల ప్రకటన విషయంలో కేంద్రం మరింత లోతుగా అధ్యయనం చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి విజ్ఞప్తి చేసారు.ఈ విషయంలో కేంద్రం తీరుపై ఆమె తీవ్ర అభ్యంతరం తెలిపారు.ఆమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖను పురందేశ్వరి రాసారు. ఏపీ ప్రభుత్వం మొత్తం అప్పులు రూ.10.77లక్షల కోట్లు, ఇప్పటికి రాష్ట్ర ఆర్ధిక తీరు అదే విధంగా ఉంది.ఈ విషయాన్నే ప్రజలకు చెప్పామన్నారు. అయితే రాష్ట్రం అప్పు రూ.4.42లక్షల కోట్లేనని కేంద్రం చెప్పడంతో ఏపీలో భారతీయ జనతాపార్టీకి ఇబ్బందిగా మారిందన్నారు. రాష్ట్రానికి చెందిన ఎంపీలు అడిగిన ప్రశ్నకు జవాబుగా కేవలం ఆర్బీబిఐ రాష్ట్రందాఖలు చేసిన అప్పులు రూ.4.42 లక్షల కోట్లు అని కేంద్రం చెప్పడంతో ఏపీలో బిజెపి ప్రతిష్టను అధికార పార్టీ దెబ్బతీస్తుందన్నారు. ఏపీ ఆర్థిక పరిస్థితిపై మరింత క్లారిటీ కోసం ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. ఏపీ ఆర్థిక పరిస్థితిపై మరింత స్పష్టత కోసం శ్వేత పత్రం విడుదలకు ఆదేశించాలని కోరారు.ఏపీలో మద్యం స్కాంపై జాతీయ దర్యాప్తు సంస్థలతో విచారణకు ఆదేశించాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్లతో సహా చేసిన అప్పులను చెప్పలేదన్నారు. రాష్ట్ర భవిష్యత్తు,ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను భవిష్యత్తులో కట్టలేని తిప్పలు నుండి బయట వేయాలనే బిజెపి రాష్ట్ర శాఖ ప్రయత్నాలను అధికార పార్టీ తప్పుగా ప్రచారం చేస్తుందనా న్నరు.ఏపీ ఆర్థిక పరిస్థితిపై కేంద్రం మరింత క్లారిటీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అప్పుల అంశంపై ఇప్పటికే రెండు పర్యాయాలు పురందేశ్వరి లేఖ రాసినట్లు సమాచారం!

# ఒబిసిలకు రిజర్వేషన్లు 50శాతానికి పెంచాలి

## పురందేశ్వరికి ఎపి బిసి సంక్షేమం సంఘం వినతి



పురందేశ్వరికి వినతిపత్రం అందజేస్తున్న కేసన శంకరరావు తదితరులు

**అమరావతి, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** బిజెపి ప్రభుత్వం తరపున 2017లో కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లోక్‌సభలో ప్రకటన చేసిన విధంగా 2021లో చేపట్టబోయే జనాభా లెక్కలు ఓబిసి, కులగణన చేపడతామని ప్రకటించారని, ఆ ప్రకటన కార్యరూపం దాల్చాలని 2024లో కులగణన చేపట్లాని ఓబిసి ప్రధాన డిమాండ్ అని పేర్కొంటూ ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. ఈమేరకు రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరికి సంక్షేమ సంఘం తరపున వినతిపత్రం అందజేవారు.. విద్య, ఉద్యోగ, ఉపాధిపరంగా అభివృద్ధికి ఆమడ దూరంలోఉన్న ఓబిసి సామాజిక వర్గం వెనుకబడి పోవటానికి కారణం కేంద్ర ప్రభుత్వ విద్యాలయాల్లో, ఉద్యోగాల్లో దామాషా ప్రకారం రిజర్వేషన్లు పొందకపోవటమే అని పేర్కొన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా అవసరమైతే ఓబిసి లకు రిజర్వేషన్లు కల్పించవచ్చని ఆర్టికల్ 38 స్పష్టంగా రాజ్యాంగంలోపొందువరచబడిందన్నారు. ఇపుడున్న 27శాతం రిజర్వేషన్లను 50శాతానికి పెంచాలని కోరుతున్నామని తెలిపారు.క్రిమిలేయర్ (సంపన్నులు) అను పదం ప్రతిభ గల ఓబిసి వారికి పెద్దగా శాపంగా మారిందన్నారు. దీన్ని పూర్తి తొలగించాలన ఓబిసిల తరపున కోరుతున్నామని తెలిపారు. ఉద్యోగాలు పొందిన ఓబిసి ఉద్యోగులకు ఎస్సీ,ఎస్టీలకు మాదిరిగానే ఉద్యోగాల్లో పదోన్నతులు కల్పించాలన్నారు.. ఓబిసిలకు విద్యా, ఉద్యోగాల్లో కల్పించబడిన 27శాతం రిజర్వేషన్లను రాజ్యాంగం 9వ షెడ్యూల్‌లో పొందుపరచాలన్నారు. ఓబిసిలను సబ్ కేటగిరీగా (ఎబిసిడి) వర్గీకరించటం జరగాలన్నారు. దీని కోసం నియమింపబడ్డ జస్టిస్ రోహిణి కమిషనర్ నివేదికను వెంటనే ప్రకటించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర శాసనసభల్లో ఓబిసిలకు దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. నారీ శక్తి వందన్-2023 పేరుతో మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించటం, వెనువెంటనే రాష్ట్రపతి ఆమోదంతోచట్టం అవ్వటం దేశరాజకీయాల్లో చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. అయితే ఓబిసి మహిళలకు ఉపకోటా కల్పించకపోవటం దురదృష్టకరమని తెలిపారు. మరొక రాజ్యాంగ సవరణ ద్వారా ఉప కోటాను 33శాతం ఓబిసి మహిళలకు కేటాయించాలని కోరుతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు.



# పార్వేటమండపంలో వేటాడిన వెంకన్న

## సహజసిద్ధంగా అడవిని తీర్చిదిద్దిన అటవీశాఖ

**తిరుమల,అక్టోబర్24 ప్రభాతవార్తప్రతినిధి:** పరమపవిత్రమైన ఏడుకొండల్లో పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపంలో మంగళవారం మధ్యాహ్నం పార్వేట ఉత్సవం వేడుకగా జరిగింది. నవరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత...విజయదశమి మరుసటిరోజు ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. గోవిందుని ఆలయం నుండి మలయప్ప స్వామి ఉభయదేవేరులతో కలసి మధ్యాహ్నం పార్వేట మండపానికి చేరుకున్నారు. అక్కడ విశేష పూజలు నిర్వహించి స్వామివారిని వేటకు రంగం సిద్ధం చేశారు. ఇక్కడ అటవీప్రాంతాన్ని సహజసిద్ధంగా పులులు, జింకలు, అడవిజంతువులతో తీర్చిదిద్దారు. విశేష పూజా కార్యక్రమం ముగిసిన తరువాత స్వామివారి తరపున ఆలయఅర్చకులు అడవిలోకి మూడుసార్లు బాణాలు వేసి వేటాడారు. దీనికి సూచకంగా పోలీసులు మూడు రౌండ్లుగాల్లోకి తుపాకీ పేల్చారు.అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

